# కథ వ్యామోహం

**వేలూరు మునుస్వామి**



**నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను. అల్లంత దూరాన వల్సమ్మను చూస్తూనే!**

**అదే కులుకు నడక.**

**సదా పెదవులపై దోబూచులాడేలాస్యం.**

**'హల్లో! సుమన్! ఎప్పుడొచ్చారీదేశానికి?' తనే ముందుగా పలకరించింది**

ఆమెను కలుసుకున్న సంభ్రమంతో మా ఓల్డ్ డిపార్ట్‌మెంట్ స్టాఫ్ గూర్చి, ఇతరత్రా పరిచయాలు చాలాసేపు ముచ్చటించుకున్నాం! ఎటూ తన చెడు నడతగూర్చి విని ఉన్నానుకాబట్టి, ప్రస్తుతం చేతి చమురుకు ఆట్టే తడుములాడుకోవాల్సిన ఇబ్బంది లేనందున ధైర్యం చేసి అడిగేశాను.

మరుక్షణాన్నే ఆమె ముఖంలో భయాందోళనలు చోటుచేసుకున్నాయి.

'ఈ దేశంలో వ్యభిచారం మహాపచారం! మరణశిక్ష లేదా కాళ్ళూ, చేతులూ తీసేస్తారు. హెల్ పనిష్మెంట్!' తనలో తనే సణుక్కుంటున్నట్లుగా మెల్లగా అంది.

నిజమే!

ఆ భయానికే కదూ అరేబియా నవాబులు ప్యారిస్, లండన్, బాంబే మొదలైన నగరాల కొచ్చి మంచినీళ్ళలా డబ్బువెచ్చించి 'కుషీ' తీర్చుకుంటారట!

ఎంతకష్టపడి 'వీసా' సంపాదించాను. అసలు నాకు బుద్ధిలేదు. ఆ ప్రాంతం ఇలాంటి





పనులకు నిషిద్ధమని తెలిసీ వెర్రి వ్యామోహంతో సత్యం విస్మరించాను.

ఆత్రగాడికి ముందు ఆలోచన తక్కువని పెద్దలు ఊరికే అన్నారా?

సరే!

కనీసం తనతోమాట, కళ్ళారా చూడ్డానికైనా, నోచుకున్నట్లుంటుందని, ఇదినా అడ్రసు! 'వీలున్నప్పుడు వస్తూండండి! కాలక్షేపానికి బావుంటుంది....' అన్నాను నా విజిటింగ్ కార్డు ఇస్తూ.

'ఇతని గదికెళ్తే ఒంటరిగా దొరికానని ఏ అఘాయిత్యానికో పూనుకుంటే... అదికాస్త ఏ ప్రాంతీయుడి దృష్టికో వస్తే. అమ్మో! ఇంకేమైనా ఉందా...'

వల్లమ్మ నోరువిప్పకున్నా కళ్ళు ఇదే అర్థాన్ని సూచించాయి.

'సారీ...'

భవిష్యత్తులో నా ఎదుట పడ్డానికే వెనుకంజ వేస్తూందన్నమాట!

'సా' మిల్లులో రంపంతో నా గుండె కోస్తున్నట్లే విలవిలలాడాను.

'నర్స్ అంటే రోగబాధితులకు సేవ చేసేదని అర్థం! అలాంటి సంఘసేవికను ఆశించడం ఎంత తప్పు! ఇలాంటి నీచ ఊహలతో మన దేశ ప్రతిష్టను దిగజార్చేలా ఎన్నడూ ప్రవర్తించకండి!' నీతులు వల్లించి సీరియస్‌గా తన దారి పట్టింది.

పెద్ద పతివ్రత పోజు!

ఇంతకూ బ్యాడ్‌లక్ నాది.

'సుమన్! ఓ సుమన్! ఎక్కడున్నావయ్యా? నా కేస్ షీట్ తీసివ్వు...' రాజేశ్వరి అరుపుతో నా పగటి కల చెదిరిపోయింది. రాజేశ్వరికూడానర్సే!

అయితే సూదంటు రాయి అందంతో, పేషెంట్స్‌కు సూదిపొడిచే నైపుణ్యంతో నా కలల రాణి వల్లమ్మకు ఫక్తు వ్యతిరేకం! దబ్బపండు ఛాయ, కొటేరేసినట్టుండే ముక్కుతో, నిలువెల్లాస్త్రీత్వం ఉట్టిపడే వల్లమ్మను ఓ మారు చూస్తే మరి జన్మలో మరిచిపోలేరు.

అంతటి విలక్షణమూర్తి!

మనదేశంలో ఎంతకాలమున్నా గొఱ్ఱెతోక బెత్తెడే అనీ అదే అరేబియన్ కంట్రీస్‌లో అయితే జీతభత్యాలు బాగా ముదతాయనీ తెగించిమరీ 'బోయింగ్' ఎక్కింది.

వల్లమ్మ మళయాళీ పిల్ల!

సామాన్యంగా కేరళదేశం ఆడవాళ్ళు అందంగా ఉంటారు.

సాహసమే వారి ఊపిరి.

దేశ విదేశాల్లో ఆడ, మగ, బ్రతుకుతెరువుకై స్థిరపడుతుంటారు. వాళ్ళకు దూరభారాల 'చింత' లేదు. కనుకనే ఎందుకాలిడినావాళ్ళే!

ప్రాయంలో ఉన్న మా కుర్రకారు జట్టుకు వల్లమ్మ అపర 'వీనస్'.




## అమ్మా నాన్నలకు అ... ఆలు

దుర్గాబాయి దేశ్‌ముఖ్ తన 12వ ఏట పంతులమ్మగా మారి, తల్లికి పాఠాలు నేర్పింది. ఆ స్ఫూర్తితో కంచిక చర్ల మండలంలోని కునికెనపాడులో బాలబాలికలు టీచర్లయి 'అక్షరదేవోభవ' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆడుతూపాడుతూ గడపాల్సిన పిల్లలు పాఠాలు చెప్తుంటే, పెద్దలు అక్షరమాలను చకచకా నేర్చేసుకుంటున్నారు! అక్షర కిరణాల కన్నా ఇదే బెస్ట్ కదూ!!

-రంజన

'భూలోకరంభ'గా కొనియాడదగిన అలాంటి సుందరి ఇట్టేకనుమరుగయ్యేసరికి ఆ వెలితి 'వెలితి'గానే మిగిలిపోయింది. మంచిడీలక్స్‌లాడ్జీ, చేతికి - నోటికి ఎడతెరిపిలేని సాలిడ్, లిక్విడ్, డిమాండ్ చేసినంత విటమిన్ 'ఎమ్'.

అరేంజ్ చేయగలిగిన దొరబాబులెలా ఆడిస్తే వల్లమ్మ అలా ఆడేదన్న రహస్యం మాకంతా ఆలస్యంగా తెలిసొచ్చింది. అదికూడా ఆమె భాష మాట్లాడే వాళ్ళకే పరిమితమన్న వదంతీ మా చెవిన పడింది.

ఆవిధంగా తను కుక్కలు చింపిన విస్తరిలాంటిదని చెడుగా విన్నా దూరంగా ఉన్న ఆ ముగ్ధమోహన రూపాన్ని స్మరించని రోజంటూ మృగ్యం.

ఆ ఆలాపనలోనే ఈవేళ వల్లమ్మను కలుసుకున్నాను భంగపడ్డాను...

నిట్టూరుస్తూ రాజేశ్వరి కేస్‌షీట్ తీసిచ్చి ఆమెను అవతలికి పంపేశాను.

అన్నట్లు నేను పెళ్ళాడిందీ ఓ నర్స్‌నే!

నర్స్ అంటే డాక్టర్స్, పేషెంట్స్, తదితర హాస్పిటల్ సిబ్బంది తో క్లోజ్‌గా మసలాలి!

అది వారి వృత్తి ధర్మం!

వల్లమ్మను నేను ఆరాధిస్తున్నట్లే నా అర్థనారిని మరెవరైనా ఆరాధించడంలేదు కదా?

'డబుల్ క్వాలరీ' చూసుకున్నాను.

కానీ...

ఈ మనసుకోత ఎవరు తీరుస్తారు. ఆరుస్తారు? అసలు దీనికంతకూ కారణం...

పరస్త్రీ వ్యామోహం!

అందు చిక్కుకున్న మగవారి 'అవస్థ' ఐమీన్, గిల్టీ కాన్సెన్ పగవారికీ వద్దు భగవాన్!!